ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 27 డిసెంబరు , 2025 | పేజీలు : 06

## నేడు సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సిపిఐ జిల్లా నల్లగొండ జిల్లా కౌన్సిల్ సమావేశం 27వ తేదీ శనివారం మధ్యాహ్నం 12 గంటలకు నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహి స్తునట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి ముఖ్యతిధిగా హాజరవుతున్నారని తెలిపారు. సమావేశం అనంతరం ఇటీవల నూతనంగా గెలుపొందిన సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లకు సన్మానం చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## వామపక్ష నాయకులు నివాళులు

**ప్రజాపక్షం/చిట్యాలః** అనేక సంవత్సరాలుగా చిట్యాల గ్రామపంచాయతి, మున్సిపాలిటిలో కార్మికుడిగా పనిచేసిన మెండె హనుమంతు అనారోగ్యంతో, పట్టణానికి చెందిన హమాలీ కార్మికుడు దేశబోయిన గంగులు రోడ్డు ప్రమాదంలో మరణిం చారు. వారి పార్ధీవ దేహాలను శుక్రవారం వామపక్షనాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. మృతదేహాలపై పూలమా లలు సమర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి షేక్ షరీఫ్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, నాయకులు బొబ్బలి సుధాకర్‌రెడ్డి, పాలమాకుల అర్జున్‌లున్నారు.

# వందేళ్లలో పీడిత ప్రజల పక్షాన సిపిఐ

### యాదాద్రి భువనగిరి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ సిపిఐ అని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం యాదాద్రి భువన గిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాధానికి వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలిచిన పార్టీ సిపిఐ అని అన్నారు. ప్రపంచ చరిత్రలోనే ఎన్ని ఒడిదుడుకులు ఎదు రైనా 100 సంవత్సరాల పాటు నిలిచిన పార్టీ సిపిఐ అని అన్నారు. పీడిత ప్రజల పక్షాన ఎన్నో సమస్యల పోరాటాలు నిర్వహించి దేశ చరిత్రలో ఎన్నో విజయాలు సాధించిందని గుర్తు చేశారు. జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలు పునిచ్చారు. అనంతరం సిపిఐ పార్టీ తరఫున సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారిని మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా నాయకులు ఎండి.ఇమ్రాన్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, సర్పంచ్‌లు ముత్యాల అంజయ్య, కురిమిద్దె వినోద, ఉప సర్పంచ్లు పల్లె మల్లారెడ్డి, రావుల ప్రశాంత్, పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.







### పేద ప్రజలకు అండ సిపిఐ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేద ప్రజలకు అండగా సీపీఐ పార్టీ జెండా ఉంటుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సీపీఐ పార్టీ ఆవి ర్భావ దినోత్సవం సందర్భగా పట్టణంలోని సాగర్ రోడ్డులో సీపీఐ జెండాను ఆయన ఆవిష్కరించి మట్లాడారు. సీపీఐ పార్టీ శత జయంతి ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న ఖమ్మంలో నిర్వహిస్తున్నామని ఈ సభకు 40 దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నందున పార్టీ సభ్యులు, సానుభూతిప రులు, కవులు, కళాకారులు, మేధావలు అందరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయీద్, పార్టీ మండల కార్య దర్శి అంజనపెల్లి రామలింగం, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, మహిళా సమాఖ్య నాయకురాలు దాసర్ల దర్గమ్మ, ఎర్రబోతు పద్మ, ఎస్‌కె.షమీమ్, సమితి సభ్యులు ఎర్రమాద శ్రీనివాస్‌రెడ్డి, సులోచన, ప్రజానాట్యమండలి నియోజకవర్గ నాయకులు వెన్నెల వెంకన్న, రహీం, వల్లపుదాసు రమేష్, అనంత వెంక టేశ్వర్లు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ బహిరంగ సభకు తరలిరండి

**ప్రజాపక్షం/చిట్యాలః** వచ్చే జనవరి 18న ఖమ్మంలో జరిగే భారత కమ్యూనిష్టు పార్టీ 100వ వార్షికోత్సవ ముగింపు సభకు కార్మిక, కర్షకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొడిగె సైదులు కోరారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అందులో ఆయన పాల్గొని మాట్లాడుతూ సిపిఐ స్వాతంత్ర్యోద్య మంలో పాల్గొని భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, దేశంలోని ప్రజలను చైతన్యం చేయడంలో ముందుండి పోరాటం చేసిందన్నారు. అదే స్పూర్తితో తెలం గాణ ప్రాంతంలో రజాకార్లను కూడా తుదముట్టించిందని సైదులు కొనియాడారు. గ్రామ కార్యదర్శి జిల్లా సత్యం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా లక్ష్మ య్య, బొడిగె బక్కశెట్టి, బొబ్బల శంకర్‌రెడ్డి, సీమ అంజయ్య, శివ, జిల్లా లింగస్వామి, సీమ లింగస్వామి, బుస్సు అంజయ్య, సగాల అశోక్, కాసర్ల శంకర్ తదిత రులు పాల్గొన్నారు.

### ఎర్రజెండాతోనే సమస్యలు పరిష్కారం

**ప్రజాపక్షం/చండూరుః** ఎర్రజెండాతోనే సమస్యలు పరిష్కా రమవుతాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సి పిఐ) 100 సంవత్సరాలు పూర్తి చేసుకొని 26 డిసెంబర్ 2026 నాటికి 101 సంవత్సరంలో అడుడితున్న సంద ర్భంగా చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యా లయం మాదగోని నర్సింహ్మా భవనం వద్ద, అమరజీవి మందడి నర్సింహ్మారెడ్డి స్థూపం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామలిం గయ్య,మండల కార్యదర్శి సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్, మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య , బొడ్డు వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు బరిగెల వెంకటేశ్ , దోటి వెంకన్న, సిహెచ్ ఊషయ్య, గంట రమేష్, ఇరిగి సంజీవ, గడ్డం నవీన్, కొండ్రెడ్డి సాయి, శివర్ల లింగస్వామి, పల్లె నర్సింహ్మా, జోగు రమేష్ ,అందిర్క పరమేష్ , టి. ముత్తయ్య , జె. పరమేష్ , సైదులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిట్యాలః** దేశంలో ఆదాని, అంబానీల దోపి డీకి వ్యతిరేకంగా కమ్యూనిష్టు పార్టీ ఉద్యమం చేపట్టనుం దని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో పార్టీ 100వ వార్షికోత్సవం సందర్భంగా దేశ గాని బాలరాజు పార్టీ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎండి అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి షేక్ షరీఫ్, నాయకులు దేవేం దర్, దండిగ నర్సింహ్మా, రావుల చిన్నవెంకన్న పాల్గొన్నారు.








## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మోతె** : మాజీ ఎంపిపి ముప్పాని ఆశ శ్రీకాంత్‌రెడ్డి గోపతండ చర్చికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. గడిచిన మూడు సంవత్సరాల నుంచి చర్చిలో కరెంట్ సౌకర్యం లేకపోవడంతో చర్చి పాస్టర్ తెలుపడంతో మానవతా హృదయంతో స్పందించి ఆర్థిక సహాయం అందించినట్లు ఆమె తెలిపారు. భవిష్యత్తులో నావంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఆమె దాతృత్వానికి చర్చి పాస్టర్, విశ్వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## మానవాళికి ఆదర్శం



**ప్రజాపక్షం/అర్వపల్లి** : ఏసుక్రీస్తు బోధనలైన ప్రేమ, శాంతి, త్యాగం, సేవవంటి బోధనలు మానవాళికి ఆదర్శనీయమైనవని రామన్నగూడెం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. గ్రామంలో చర్చి వేడుకల్లో ఆయన పాల్గొని క్రైస్తవులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేసి కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్, పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, విశ్వాసులు పాల్గొన్నారు.

## ఏఈగా సైదయ్య



**ప్రజాపక్షం/చింతలపాలెం** : చింతలపాలెం విద్యుత్ ఏఈగా సైదయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో నడిగూడెం ఏఈ గా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మండల విద్యుత్ ఉద్యోగులు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సాయిబాబు, ఎల్ఐలు పాషా, నరసింహరావు, లైన్‌మెన్ వీరబాబు, యండి అలీం, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కేసారం గ్రామ సర్పంచ్ కమ్మగాని మనోహరనరసింహ్మా గౌడ్ అన్నారు. శుక్రవారం భువనగిరి మండలంలోని కేసారం గ్రామంలో ఎంఎన్ ఆర్జీఎస్, సీడీపి నిధులు రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన పనులకు భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో దశల వారిగా కొత్త పనులను ప్రారంభం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌరారం నరేష్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెట్లను కాపాడాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : ఎండుతున్న వేపచెట్లను కాపాడాలని పర్యవరణ ప్రేమికులు కోరుతున్నారు. ఔషధగుణాలు కల్గిన వేపచెట్లు ఎండడాన్ని చూసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, వేపచెట్లను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన బాల్య స్నేహితులు



**ప్రజాపక్షం/హాలియా:** తమ చిన్ననాటి బాల్యమిత్రుడు ఒక గ్రామానికి ప్రధమ పౌరుడు అయినందుకు నాటి స్నేహితులంతా కలిసి ఆయనను సన్మానించి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. మూడు దశాబ్దాల తర్వాత ఎక్కడో ఉన్న స్నేహితులు తమ బాల్యమిత్రుడు సర్పంచ్ అయ్యాడని తెలుసుకొని ఆనందపడ్డారు. తమ మిత్రుడు ఒక గ్రామానికి ప్రధమ పౌరుడు అయినందుకు గర్వపడి వారంతా ఏకమై శుక్రవారం ఆయనని ఘనంగా సన్మానించి అభినందించారు. ఇంతా చెబుతున్నారు.. అసలు ఆ సర్పంచ్ ఎవరు? ఏ ఊరు! చెప్పకుండానే ఇన్ని విషయాలు చెప్పారు అసలు విషయం లోకి రండి అనుకుంటున్నారు కదూ... మీకు అసలు విషయంలోకి ఎప్పుడు వెళ్లాలా అన్నట్లు ఉంది. ఇక అసలు విషయంలోకి వస్తే మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన అలుగుల బ్రహ్మానంద రెడ్డి మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీచేసి ఘనవిజయం సాధించారు. తమ చిన్ననాటి స్నేహితుడు సర్పంచ్ అయినందుకు గర్వించిన తమ చిన్ననాటి స్నేహితులతో పాటు 1989/90 పదవ తరగతి మిత్రులందరికీ సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి ఇంటికి వెళ్లి దంపతుల ఇద్దరిని ఘనంగా సన్మానం చేశారు. నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూనే బాధ్యతాయుతమైన పదవిని గెలిచిన బ్రహ్మానంద రెడ్డి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాలియా మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాసులు,షేక్ జలీల్,చవ్వాకుల రాజు,వర్కాల శేఖర్ రెడ్డి, నల్లగొండ శ్రీనివాసులు, యాద సత్యనారాయణ,ఆవుల శ్రీనయ్య,ఆవుల సైదయ్య,షేక్ హాజీ బాబా,తరి సైదులు,పోల శ్రీనివాసులు,మద్దోజు బ్రహ్మచారి,బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తాం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన సర్పంచులు కదం తొక్కి తమ గ్రామాలలో పనులను మొదలుపెట్టారు. రైతుల వ్యవసాయానికి సాగునీరు అందించే లక్ష్యంతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మూసీ నది మరమ్మతులు చేపట్టిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన సర్పంచులు మాట నిలబెట్టుకునేందుకు బండ రావిరాల నుండి మొదలయ్యే మూసి కాలువ, పిలాయిపల్లి నుంచి మొదలుకొని జై కేసారం వరకు పారే కాలువలో ప్రవాహానికి అడ్డుగా నిలిచే గుర్రపు డెకాకు తొలగించే పనిలో సర్పంచులు నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో పిలాయిపల్లి, పెద్ద గూడెం, జూలూరు గ్రామ సర్పంచులు పెరుమాళ్ళ మహాలక్ష్మి దానయ్య, ఫకీరు లతా నర్సిరెడ్డి, కాసుల అంజయ్య గౌడ్. ఉప సర్పంచ్ బంధారపు లక్ష్మణ్ గౌడ్, వార్డు సభ్యులు ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసులు. మండల నాయకులు బండారు ప్రకాశ్ రెడ్డి, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మార్కండేశ్వర స్వామి 49వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి 49వ వార్షిక బ్రహ్మోత్సవాలు వచ్చే జనవరి 21వ తేదీ నుండి జనవరి 28వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ధర్మకర్తల మండలి ఒక ప్రకటనలో తెలిపింది. బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన శ్రీ భద్రవతి భావనాఋషి కళ్యాణం 25న, శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం 26న, శత ఘటాభిషేకం 27న రథోత్సవం 28న నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరుగుతుందని రోజులు ఉదయం సాయంత్రం పూర్తిగా కార్యక్రమాలు కనుల పండగ జరగనున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని అన్నారు. దేవాలయ చైర్మన్ డా.సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి యాదగిరి, ధర్మకర్తలు మెరుగు యతినందం, బడుగు బాలమణి, గుండు జయలక్ష్మి, దునుక పద్మావతి, పొట్టబత్తిని శిరీష ప్రకటనలో పాల్గొన్నారు.

## భువనగిరిలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగే ముదిరాజ్ సర్పంచ్ల సన్మాన సభను జయప్రదం చేయాలని ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు పిట్టల అశోక్, పిట్టల బాలరాజు, గుర్రాల శివ నాగేందర్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి క్లబ్ ఆవరణంలో సన్మాన సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కుక్కదువు సోమయ్య, సాదు విజయకుమార్, ఉడుత భాస్కర్, ఎనబోయిన జాంగిర్, బోయిని బాలయ్య, చాగంటి నరసింహ, బిస్కుంట సత్యనారాయణ, దిడ్డి కాడి భగత్, గుర్రాల మల్లేష్, డొప్ప వెంకటేష్, జిన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి, మంత్రిని కలిసిన జిల్లా డిసిసి

**ప్రజాపక్షం/తుంగతుర్తి** : తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రజాభవన్‌లో శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నూతన డిసిసి గుడిపాటి నర్సయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక





**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : యుటిఎఫ్ పెన్‌పహాడ్ మండల నూతన కార్యవర్గాన్ని టిఎస్ యుటిఎఫ్ భవన్‌లో సంఘ సమావేశంలో ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా ముత్తినేని వెంకన్న (యుపిఎస్ చెట్లముకుందాపురం), ప్రధాన కార్యదర్శిగా ఎస్ లింగయ్య (ఎంపిపిఎస్ అనాజీపురం), ఉపాధ్యక్షులుగా కీత వీరేంద్ర (జడ్‌పిహెచ్‌ఎస్ చీదెళ్ళ), డి పద్మ (పిఎస్ నూర్జాహాన్‌పేట), కోశాధికారిగా జి రాంబాబు (పిఎస్ పెన్‌పహాడ్), కార్యదర్శులుగా విజయ్ కుమార్ (యుపిఎస్ పొట్లపహాడ్), గోవింద్ (పిఎస్ లింగాల), రాములు (పిఎస్ మున్య తండ), సతీష్ (పిఎస్ అనంతారం), అనిత (గురుకుల సింగారెడ్డిపాలెం), కన్వీనర్ పి నర్సయ్య (యుపిఎస్ దోసపహాడ్), రాంజీ, శ్రావణి (యుపిఎస్ చెట్లముకుందాపురం)తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

## సర్పంచ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/కోదాడ రూరల్** : మండలంలోని గణపవరం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా ఎన్నికైన బల్గూరి స్నేహ దుర్గయ్య నివాసంలో బాల్యమిత్రుడు రామలక్ష్మి పురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నెం అంజిరెడ్డి శాలువా, బొకెతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ నా బాల్యమిత్రుడు దుర్గయ్య సతీమణి స్నేహ గణపవరం గ్రామ పంచాయితీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవాజి నాగేశ్వరరావు, సానికొమ్ము తరుణ్‌రెడ్డి, కొండా ధనమూర్తి, అమరగాని లక్ష్మయ్య, పోశం శ్రీను, శ్రీను, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## దైవభక్తి మానసిక ప్రశాంతత

**ప్రజాపక్షం/తుంగతుర్తి** : దైవభక్తి ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని టీచర్స్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని శివాలయాన్ని ఆయన కుటుంబ సభ్యులతో సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. తాను కూడా ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు గుర్తు చేసుకున్నారు. అనంతరం శివాలయంలో ప్రధాన అర్చకులు ఎర్ర హరికృష్ణ ఆధ్వర్యంలో ఆలయ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ అర్చకులు మధుసూదన్, బ్రహ్మచారి, రమేష్, శ్రీశైలం, నరేష్ పాల్గొన్నారు.



# ఎర్రజెండాకు నూరేళ్లు





**ప్రజాపక్షం/మర్రిగూడ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల సందర్భంగా తమ్మడపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎగరవేసి కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చేల్లం పాండురంగారావు హాజరై ఆయన కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి జిల్లా బాలకృష్ణ,సహాయ కార్యదర్శి మొగిలి నరసింహ సీనియర్ నాయకులు కొట్టం యాదయ్య,రాజయ్య,జిల్లా శేఖర్, పొన్నమ్మ, చేల్లం నరసింహ,బాలయ్య,వెంకటయ్య, జంగమ్మ ,పోశయ్య తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వేములపల్లి:** స్వతంత్ర ఉద్యమ కాలం నుండి నేటి వరకు అలుపెరుగని పోరాటం చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో 101 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల నాగయ్య,మండల సహాయ కార్యదర్శి మద్దిరాల వెంకటరెడ్డి,తిమ్మారెడ్డి గూడెం వార్డు నెంబర్ కత్తుల భిక్షం,నాయకులు బోస్కా పరమేష్,తర్రి ప్రభాకర్,జిల్లా ధనమ్మ,కదురూ శిరీష,షేక్ అజ్మత్ బాబా ,జిల్లా యశ్వంత్,రోష సాత్విక్,ంతోష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ (దామరచర్ల):** దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు గుర్తు చేశారు. శుక్రవారం సిపిఐ ఆవిర్భావం దినోత్సవం దామరచర్ల మండల కేంద్రంలో కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బిల్లా కనకయ్య విచ్చేసి ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గిజజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగ నాయక్,సిపిఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంత,సీసీనియర్ నేతలు జమ్ముల కోటయ్య,భాగం శేషయ్య,గజ్జల లక్ష్మీ నరసింహ రెడ్డి,పేరుపొంగు లక్ష్మయ్య,పేరుపొంగు సైదులు,దర్శనంవినయ్,శివ,రవి,వెంకన్న,రాములు,మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** భారత కమ్యూనిస్టు పార్టీ వంద వసంతాల ముగింపు ఉత్సవాల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయం పై సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్



రెడ్డి ఆవిష్కరించారు. ఈఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, కొండూరు వెంకటేష్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, దాసరి మనోహర్, నీల బిక్షపతి, బోయ మంకులు, దాసరి కృష్ణ, , బెదరకోట యాదయ్య ఉబ్బు దర్శన్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోలేపాక యాదయ్య, పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్, బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సిద్దాల సాయికుమార్, బొడిగ సుదర్శన్, పులిపలుపుల మల్లేశం, మచ్చ లక్ష్మీనారాయణ, సొప్పరి వెంకటేశం, ఎడవల్లి వేణు, ఆటో యూనియన్ నాయకులు ఎనుగుల ఉప్పలయ్య, సోమయ్య, సైదులు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో త్యాగాలు,పోరాటాలు చేసింది కేవలం సీపీఐ పార్టీ మాత్రమేనని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా అన్నారు. సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రామన్నపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎర్ర రమేష్‌గౌడ్, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, ఉట్కూరి భగవంత, భారతమ్మ, గంగాపురం వెంకటయ్య, వీరమళ్ల వెంకటయ్య, వీరమళ్ల ముత్తయ్య, గంగాపురం యాదయ్య, కళ్లెం యాదగిరి, సంగిశెట్టి పాండు, ఉట్కూరు కృష్ణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** కమ్యూనిజం పుట్టి నేటికి వందేళ్ళు పూర్తి అయ్యాయని, కమ్యూనిజంతోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, సిపిఐ సీనియర్ నాయకులు రేగు సిద్ధయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఆలేటి బాలరాజు, బోల శ్రీనివాసు, బీరకాయల మల్లేష్, జీవికలపల్లి పాండు, బొలగాని అశోకు, జీవికిలపల్లి గణేష్,





రేగు యాదయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** సమ సమాజ స్థాపన కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో సిపిఐ ఎర్ర జెండాను నాయకులతో కలిసి పల్లా దేవేందర్‌రెడ్డి ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి సోమ్లానాయక్, కల్లు చరణ్‌రెడ్డి, శ్రీనివాస్, శంకర్, సోమ్లా, పెద్దిరాజు, లింగయ్య, హాతీరాం, నందు, జవహర్‌లాల్, రవి, వెంకటేశ్వర్లు, రాజు, బాబా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** ప్రజా పోరాటాల కేరాఫ్ అడ్రస్ ఎర్రజెండా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భువనగిరి మండలంలోని బస్వాపురం, అనంతారం, వడాయిగూడెం, హనుమాపురం, బొమ్మాయిపల్లి గ్రామాలలో ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, నాయకులు ముదిగొండ ఠాగూర్, చింతల పెంటయ్య, కోట శంకర్, సోమన ఐలయ్య, కూరాకుల అబ్బులు, ముసునూరు చంద్రశేఖర్, ముదిగొండ మహేష్, రాసాల పెంటయ్య, బాలస్వామి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర నాయకులతో కలిసి సిపిఐ జెండాను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య. కార్యవర్గ సభ్యులు కొమురయ్య, జోసఫ్, స్వామి, బిక్షం, స్వామి తదితరులు ఉన్నారు.

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గన్నేర్లపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రమావత్ శివమంగ్లీ సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సినియర్ నాయకులు గుమ్మకొండ శేఖర్‌రెడ్డి, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంగలయ్య, మాజీ శాఖ కార్యదర్శి పర్వతాలు, వార్డు సభ్యులు సైదులు, దేవిలాల్, రామస్వామి, బర్మా, గోపాల్, దశరథ, శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఉషయ్య, శ్రీశైలం, శివ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/కనగల్:** సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన ఎక్స్ రోడ్‌లో శుక్రవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.పార్టీ జెండాను సిపిఐ మండల కార్యదర్శి గంట సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల సహయ కార్యదర్శి దోటి పాండరి, నాయకులు జోగు సురేందర్,కట్ట యాదయ్య, లచ్చయ్య,వనం యాదయ్య ఉన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ (నార్కట్ పల్లి):** ఖమ్మం పట్టణంలో జనవరి18న చారిత్రాత్మకంగా జరిగే సిపిఐ శత వార్షికోత్సవ ముగింపు జాతీయ బహిరంగ సభ జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నార్కట్ పల్లి మండల కేంద్రంలో పార్టీ జెండాను శ్రవణ్ కుమార్ ఆవిష్కరించి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏండి అక్బర్,వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జిల్లా సత్యం,ఎస్కె షరీఫ్,మండల నాయకులు సంగిశెట్టి శ్రీనివాస్,ఆలకుంట్ల నరసింహ,బాసాని శంకర్,బోడ మల్లేష్,ఉప్పల సైదులు, శ్రీపతి స్వామి,ఎస్కె నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులుగా నిబద్ధతతో సేవలందించాలి



**ప్రజాపక్షం/మోటకొండూరు** : ప్రజలు నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ప్రజా ప్రతినిధులుగా నిబద్ధతతో సేవలందించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన రజక సంఘం నాయకులను శుక్రవారం మండలంలోని వర్టూరులో జిల్లా యూత్ అధ్యక్షులు గట్టికొప్పుల నవీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, మాజీ సర్పంచ్ నెమ్మాని సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ హాజరై నూతన ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించి అభినందించారు. వర్టూరు సర్పంచ్‌గా గట్టికొప్పుల సరిత మచ్చేంధర్ వార్డు మెంబర్లు గట్టికొప్పుల మేఘన, గట్టికొప్పుల యాదలక్ష్మి, గట్టికొప్పుల దివ్య శ్రీరాం కో ఆప్షన్ మెంబర్, బస్వపురం గ్రామ వార్డు మెంబర్ ముదిగొండ హేమలత జమ్మయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలిమినేటి వెంకటేష్, మరిపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొల్లారం జహంగీర్, జిల్లా సంయుక్త కార్యదర్శి జూపల్లి నర్సింహులు, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి అంజయ్య, జిల్లా నాయకులు గొలనుకొండ పాండు, కాంబోజు నాగరాజు, జి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా దుస్తులు పంపిణీ

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (ఎం)** : మోడ్రన్ కబడ్డీ జిల్లా జట్టుకు స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ, వార్డు సభ్యులు గడ్డం సతీష్, ఎండి అజీముద్దీన్, మజ్జిగ రాంబాబు, పిఈటి ఉప్పలయ్య, నాతి రాము, బూడిద సాయి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన విశ్వబ్రాహ్మణ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ సభ్యుల శాలువాలు,పూలమాలలతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని నీర్నెముల 3వ వార్డు మెంబర్ మల్లిఖార్జునను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ రానున్న రోజుల్లో విశ్వకర్మ సం ఘం బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

## నట్టల నివారణ టీకాలు



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత నట్టల నివారణ శిబిరాలను గొర్రెలు, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని మాచారం గ్రామ సర్పంచ్ ఇటిక్యాల శ్రీనివాస్ కోరారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన శిభిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ అనంతుల వెంకన్న, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/మర్రిగూడ** : మండలం రాంరెడ్డిపల్లిలో నిలిచిపోయిన అభివృద్ధి,పారిశుధ్య పనులకు మోక్షం లభించింది.గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్య వేక్షించి,పంచాయతీ సిబ్బందితో కలిసి మురుగునీటి గుంటలను పూడ్పించారు.కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి,వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే తమ లక్ష్యమని సర్పంచ్ తెలిపారు.



# సర్పంచ్‌లు యుగేందర్‌రెడ్డి, రామకృష్ణలకు సన్మానం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నూతనంగా ఎన్నికైన కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి, దోనియాల గ్రామ సర్పంచ్ ఇరిగి రామకృష్ణ, మల్లేపల్లి ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, దోనియాల ఉప సర్పంచ్ ఎలిమినేటి లింగయ్య, వార్డు సభ్యులు ముచ్చర్ల మాధవి కరుణాకర్, ఊరే నరేష్‌లను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన దేవరకొండ మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామంలోని అభివృద్ది పనులపై దృష్టి సారించి, ప్రజల సమస్యలు పరిష్కరించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, పానుగంటి మల్లయ్య, నీల లక్ష్మయ్య, కర్నాటి శ్రీను, దాచేపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు కుర్ర విష్ణు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మున్సిపల్ వైస్ చైర్మన్ పదవీ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న క్రమంలో అకాల మరణం చెందిన కుర్ర విష్ణు చిరస్మరణీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్దార్థ అన్నారు. సేవా సుగుణం, మంచితనానికి మారుపేరుగా, అందరిని ఆప్యాయంగా పలకరించే కుర్ర విష్ణు మిర్యాలగూడ ప్రజల గుండెల్లో పదిలమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. శుక్రవారం ఆయన 2వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు అల్పాహారం చేశారు. కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, మగ్దుంపాషా, ఇలియాస్‌ఖాన్, పెద్ది శ్రీనివాస‌గౌడ్, సాధినేని శ్రీనివాసరావు, పూనాటి లక్ష్మినారాయణ, పద్మశెట్టి కోటేశ్వర్‌రావు, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, లింగంపల్లి చిరంజీవి, వింజం శ్రీధర్, పరిమి రామవతారం, నాగభూషణం పాల్గొన్నారు.

## బిజెపిలో బిసిలను అన్యాయం చేస్తున నాగం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బిజెపి నల్లగొండ పార్లమెంట్ కోకన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్‌పై గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,అతని అనుచరులు దాడి చేయడంతో దాడి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం పట్టణ కేంద్రంలోని గడియారం సెంటర్‌లో యాదవ సంఘం,బిసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.వర్షిత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ..తన క్రిందులుగా ఉన్న ఫ్లెక్సీలను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పాల్గొని మాట్లాడారు. యాదవులపై దాడి చేస్తే సహించేది లేదని వెంటనే బిజెపి అదిష్టానం తక్షణమే జిల్లా అధ్యక్ష పదవి నుండి నాగం వర్షిత్ రెడ్డిని తొలగించి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిల్లి రామరాజు యాదవ్‌కు వర్షిత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనకార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్,బీసీ సంఘం నాయకులు మిర్యాల యాదగిరి,బీసీ జేఏసీ నాయకులు గజ్జి అజయ్ యాదవ్,అల్లి వేణు యాదవ్,నరేష్ గౌడ్,రేణుక,లక్ష్మి,గట్టిగొర్ల సత్యనారాయణ యాదవ్,చల్లా కోటేష్ యాదవ్, గుండబోయిన సురేష్ యాదవ్,కుంటి గొర్ల లింగయ్య యాదవ్,బత్తుల నరేష్ యాదవ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బోళ్ల నాగరాజు,వనం వెంకటేశ్వర్లు,విశ్వనాధుల శివకుమార్,పాల్వాయి రవి, జిల్లేపల్లి సాయి,తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని సీతారాంపురం శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణదేవాలయంలో శుక్రవారం ధనుర్మాస వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుప్పావై పాశురముల గురించి శ్రీమాన్ ఠంయ్యాల ఫణికుమారచార్యలు, సునిల్ కుమారాచార్యులు, వరుణ్ కుమారచార్యులు భక్తులకు వివరించారు. ఈనెల 28న శ్రీశ్రీశ్రీ త్రిదండి రామచంద్ర రామానుజజియర్ స్వామి ఆలయాన్ని సందర్శించనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ఛైర్మన్ డాక్టర్ బండారు కుశలయ్య కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద్, గోళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## షీలోహు మందిరంలో క్రిస్మస్ వేడుకలు





**ప్రజాఫక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులోని షీలోహు ప్రార్ధన మందిరంలో పాస్టర్ దేవకుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను గురువారం ప్రశాంతంగా నిర్వహించారు. చర్చిలో క్రైస్తవ సోదర, సోదరీమణులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పాస్టర్ దేవకుమార్ స్థానిక గ్రామ పంచాయతీ 80 మంది సఫాయి కార్మికులకు బట్టలు, చీరలను ఉపసర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య చేతుల మీదుగా పంపిణి చేశారు.

మండల కేంద్రంలోని విలేకరి కాలనీలో ఉన్న హోరెబు పెంతెకొస్తు చర్చిలో పాస్టర్ సునిల్‌కుమార్ ఆ ధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## రాజకీయాలలోకి రావాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్** : ముస్లీం సోదరులు రాజకీయాలలోకి వచ్చి ప్రజలకు సేవ చేసె బాగ్యం కల్పించుకోవారని మోటకొండూర్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు, మజీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ బురాన్ అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని జుమా మజీదులో ఇటీవల 10వ వార్డు సభ్యులుగా ఎన్నికైన ఎండి యాకూబ్ బాబాను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీమ్ సోదరులు చాల తక్కువ మంది రాజకీయాలలో పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి జాంగిర్, చాంద్ పాషా, ఖలీల్, హాజీ మస్తాన్, అన్వర్, ముషారఫ్, నసీర్, వసీం, జమీర్ పాల్గొన్నారు.

## నేడు 3ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల 33/11కేవి సబ్ స్టేషన్ లో 5ఎంబిఏ నుండి 8ఎంవిఏ(పవర్ ట్రాన్స్‌ఫార్మర్) మార్చుతున్న నేపథ్యంలో సబ్ స్టేషన్ పరిధిలోని తిర్యాల, అనంతారం గ్రామాలలో నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు 3ఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడిఈ బాలు శుక్రవారం తెలిపారు.

# నరసింహ్మా మృతదేహానికి పలువురు నివాళులు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట మాజీ ఎంపీటీసీ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగె నరసింహ అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన మృతదేహానికి శుక్రవారం సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ, సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**నరసింహ మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే లింగయ్య..**

మాజీ ఎంపీటీసీ గొరిగె నరసింహ అకస్మాత్తుగా మృతి చెందారన్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం నివాసానికి చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందుల రాములు, పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్, ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాసు విక్రమ్ తదితరులు ఉన్నారు.

**– కాంగ్రెస్ నాయకుల నివాళి...**

మృతిచెందిన మాజీ ఎంపీటీసీ గొరెగి నరసింహ మృతదేహాన్ని రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొద్దిన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, మొహమ్మద్ నాసర్, వనం చంద్రశేఖర్, జెల్లా వెంకటేశం తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ నరసింహ మృతదేహాన్ని సందర్శించి పూమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట గుండాల నరసింహ, గుండాల సతీష్, యాదయ్య, గుండాల రమేష్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గొరిగె నరసింహ మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు మేక అశోక్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.











# ప్రపంచపటంలో బంగ్లాదేశ్ చిత్రపటం మారిపోతుంది

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** హిందువులపై దాడులు ఆపకపోతే ప్రపంచ పటంలో బంగ్లాదేశ్ చిత్రపటం మారిపోతుందని విశ్వహిందూ పరిషత్ ప్రాంత సహకార్యదర్శి తోట భాను ప్రసాద్ అన్నారు. శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా భువనగిరి పాత బస్టాండ్ నుంచి జగదేవపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గీస ఆనంద్, ఉపాధ్యక్షులు పసునూరి మనోహర్, ఉపాధ్యక్షులు సుక్కల శ్రీశైలం యాదవ్, మాతృ శక్తి జిల్లా అధ్యక్షురాలు అరుణ జ్యోతి, కోశాధికారి చామ రవీందర్, సహకార కార్యదర్శి గారిశే శేఖర్, లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేర్ వేణు, ఆకుల అనిల్ పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్, వల్లబోజు సతీష్, రెడ్డబోయిన బాలరాజు, ముఖ్య కార్యకర్తలు హిందుత్వవాదులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీస్తు జననం విశ్వాసానికి పర్వదినం



**ప్రజాపక్షం/నందికొండ:**నందికొండ మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక సెయింట్ జోసఫ్ దేవాలయంలో గురువారం క్రిస్మస్ పండుగను క్రైస్తవులుఅత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు అంతయ్య,డిఎస్ రాజు, దేవరెడ్డి, అంతోని,సిస్టర్లు లలిత,మత్తిన పాల్గొన్నారు.




# డిండి సర్పంచ్ రవికి సన్మానం

**ప్రజాపక్షం/డిండి;** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా డిండి గ్రామ సర్పంచ్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థి నల్లగంతుల రవి ఎన్నిక కావడంతో డిండి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన రవిని శుక్రవారం డిసిసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడుతూ నాకు గుర్తింపు డిండి క్రికెట్ క్లబ్ నుండి వచ్చిందని, పూర్వ అనుభవాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిసిసి సభ్యులు కలీం, ఏటి కృష్ణ, జయవర్ధన్, సాయి, కిట్టు, ప్రశాంత్, రవిశంకర్, వంశీ, శ్యామ్, అంజి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ఎవరు చనిపోయిన కుల, మత తారతమ్యం లేకుండా ఆకుటుంబానికి ఆపదలో అండగా నిలిచేందుకు రూ. 5వేలు ఖానాపూర్ గ్రామ సర్పంచ్ తిప్పర్తి ప్రతిమ విజేందర్‌రెడ్డి అందజేస్తున్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన తాటికొండ అంజమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు సర్పంచ్ ప్రతిమ విజేందర్‌రెడ్డి రూ. 5వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో తాటికొండ శ్రీను, జమ్ములు, కుమార్; కృష్ణయ్య, సైదులు, శ్రీశైలం, రఘుపతి తదితరులు పాల్గొన్నారు..



# వైన్‌షాపుల నిర్వాహకుల అక్రమ దోపిడీ ఆపకపోతే ఉద్యమం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలో వైన్‌షాపుల నిర్వాహకులు ఎమ్మార్పీ ధరల కన్నా ఒక్కో బాటిల్‌పై అదనంగా 15 రూపాయలు అక్రమంగావసూలు చేస్తూ సామాన్య ప్రజలను దోచుకుంటున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఎడవెల్లి బాటసారి తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వైన్‌షాపులు సిండికేట్‌గా మారి బెల్టుషాపుల పేరుతో ప్రతి గ్రామంలో అక్రమ విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి, అబ్కారి శాఖను సైతం తలదన్నేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ అక్రమ దందా బహిరంగంగాసాగుతున్న అబ్కారి అధికారులు మాకు సమాచారంలేదు అంటూ బుకాయించడం దారుణమన్నారు. కేవలం ఒక్క మేజర్ గ్రామ పంచాయతీ నుంచే రోజుకు 15వేల నుండి నెలకు రూ.4.5 లక్షల మేర ప్రజలపై అదనపు భారం పడుతుందని అన్నారు. ఈ డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్తోంది. అధికారుల అండ లేకుండా ఇంతపెద్ద దందా సాధ్యమా అని ప్రశ్నించారు. ఎమ్మార్పీ ధరల కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసిన అదిచట్ట విరుద్ధమేనని స్పష్టం చేశారు. తక్షణమే బెల్టుషాపులను మూసివేయాలని కోరారు.

# యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు గోడప్రతిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కోదాడ:** ఈనెల 28, 29 తేదీలలో జనగామంలో జరిగే టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యా సదస్సు గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగ, ఉపాధ్యాయ రంగ సమస్యలపై సదస్సులో రాష్ట్ర నాయకత్వంతో చర్చించి కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారని అన్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు చావా రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటతో పాటు జనగాం జిల్లా



ఉన్నతాధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు కోదాడలోని యూటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు నాగేశ్వరరావు, పాండురంగాచారి, గోపయ్య, సక్రు, మైసయ్య, నక్క శ్రీనివాస్, ఎం.బాబు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# మండల సర్పంచుల ఫోరం ఎన్నిక..



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల సర్పంచుల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా జక్కా రాఘవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కటికే జంగయ్య యాదవ్, కాశపాక శ్రీరామ్, నాగేల్లి గిరిజా రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ర్యాకల సంతోష శ్రీనివాస్, కార్యదర్శి లు బోయిని కళ పాండు, కంకల లలిత కిష్టయ్య, సంయుక్త కార్యదర్శిలు కొండూరు ధనమ్మ సత్యానారాయణ గౌడ్, తోటకూరి శంకరయ్య, కోశాధికారి పడాల వెంకటేశ్వర్లు, కార్యవర్గం సభ్యులుగా గోద రమాదేవి శ్రీనివాస్ గౌడ్, గాదే యశోద, కమ్మగాని మనోహర నరసింహ గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్లు ఎడ్ల సత్తిరెడ్డి, బల్గూరి మధుసూదన్ రెడ్డి, నాయకులు కేశపట్నం రమేష్, గోద శ్రీనివాస్ గౌడ్, బోయిని పాండు, కంకల కిష్టయ్య, సుబ్బూరు రమేష్, ర్యాకల శ్రీనివాస్, నోముల మహేందర్ రెడ్డి, కమ్మగాని నరసింహ గౌడ్, మధు రెడ్డి పాల్గొన్నారు.

# గొర్రెలఫారం షెడ్ ఓపెనింగ్



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలోని రంగుండ్ల గ్రామంలో నుండి లక్ష్మీపురం వెళ్లేదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీదేవి చీప్ పరం గొర్రెల పెంపకం షెడ్ ఓపెనింగ్ కి మాజీ సర్పంచ్ మంగ నాయక్,లాలునాయక్‌ల ఆహ్వాన మేరకు రంగుండ్ల గ్రామ సర్పంచ్ ఆంగోత్ గోపాల్ నాయక్ హాజరై చీప్ పరం షెడ్ ని కొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగుండ్ల గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో గెలుపు కు కృషిచేసిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన ఉపసర్పంచ్ బంగారి మన్య నాయక్,వార్డ్ మెంబర్ సర్దార్ నాయక్,హరి నాయక్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగుండ్ల గ్రామ సర్పంచ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలోని రంగుండ్ల గ్రామ సర్పంచిగా బాధ్యతలు స్వీకరించినందున వారి నివాసంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసి రెడ్డి పాండురంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎడవెల్లి దిలీప్ రెడ్డి, తిరుమలనాథ దేవస్థానం మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, ఉప సర్పంచ్ ఆంగోత్ మన్య (బంగారి)వార్డు మెంబర్లు సర్దార్ నాయక్,హరినాయక్,రవి నాయక్,బాలు నాయక్,సురేష్ నాయక్,మంగ్య నాయక్,నెహ్రూ నాయక్,సాయి నాయక్‌తదితరులు పాల్గొన్నారు.



# సమ సమాజ సాధనే సిపిఐ లక్ష్యం






**ప్రజాపక్షం/గరిడేపల్లి:** పేద ప్రజల జీవితాలలో వెలుగులు రావాలంటే భారతదేశంలో కూడా ఎర్రజెండా రాజ్యం రావడం ద్వారానే సాధ్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గరిడేపల్లి మండలంలోని గానుగబండ, కొండాయిగూడెం గ్రామాల్లో అరుణ పథకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ అవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అంబరాలను అంటే సంబురాలు జరుపుకుంటున్నారని అని అన్నారు. దోపిడి రహిత సమాజ సాధనే సిపిఐ లక్ష్యమని ఆయన అన్నారు. భారతదేశంలో కూడా ఎదో ఒక రోజు కమ్యూనిస్టు పార్టీ రాజ్యం రాక తప్పదని అన్నారు. జనవరి 18న ఖమ్మం పట్టణంలో సిపిఐ శతాబ్ది ఉత్సావాలను ఘనంగా నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి మండలంలోని సిపిఐ కార్యకర్తలు, నాయకులు వందలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, గ్రామ సర్పంచ్ కడియాలపద్మ, ఉప సర్పంచ్ నాగుల్‌మీరా, సిపిఐ నాయకులు పంగ గోవిందు, బక్కయ్య, ఈదయ్య, సైదులు, ఈద ఆంజనేయులు, చింతలచెర్వు పుల్లయ్య, పంగ సైదులు, షేక్ నబీసాహెబ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** బ్రిటిష్ నైజాం పాలన కాలంనుండి అనేక నిర్బంధాలను ఎదుర్కొని అణగారిన వర్గాల ప్రజల సమస్యలపై పోరాడుతున్న కమ్యూనిస్టులకు సవాళ్లు కొత్త కాదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ లో సిపిఐ 100 ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, దొంతగాని సత్యనారాయణ, మామిడి వెంకయ్య, సోమగాని కృష్ణ, జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** పేద ప్రజల జీవితాలలో వెలుగులు రావాలంటే భారతదేశంలో కూడా ఎర్రజెండా రాజ్యం రావడం ద్వారానే సాధ్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ సిపిఐ కార్యాలయంలో సిపిఐ జెండాను పట్టణ కార్యదర్శి ఎస్‌కె లతీఫ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకలు ఉప్పతల శ్రీనివాస్, కట్టకోల రమేష్, జాని, సైదులు, ఇంటి లింగయ్య, మోసిన్, అంజన్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.



## ప్రజలతో మమేకమై అభివృద్ధికి తోడ్పడాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** గ్రామ ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి తోడ్పాటు కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ, మండల కమిటి సమావేశంలో హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో లక్కవరం, అమరవరం గ్రామ పంచాయతీల వార్డు సభ్యులుగా ఎన్నికైన కందుల రమణ, రణపంగు మాధవి లను ఉభయ కమిటిలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో ఆరు గ్రామ పంచాయతీలను గెలుచుకున్నామని తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు మాట్లాడుతూ వార్డు సభ్యులు గ్రామంలో ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవరం మల్లిశ్వరి, జిల్లా సమితి సభ్యులు ఎల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయ, కందుల వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, గుండా రమేష్, జక్కుల రమేష్, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, సురేందర్, సుందరి పద్మ పాల్గొన్నారు.





## సేవ, కమ్యూనిజం వెంకటరెడ్డి జీవితం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సామాజిక ఆధ్యాత్మిక సేవ, కమ్యూనిజం సిద్దంతాలు వారసత్వం లక్ష్యంగా పశ్య వెంకటరెడ్డి జీవితాంతం జీవించారని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ సీనియర్ నాయకుడ పశ్య వెంకటరెడ్డి ద్వితీయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. నిజాయితీగాల నాయకుడిగా, తాను నమ్మిన సిద్ధంతాలను ఆచరించి ప్రజల్లోకి తీసుకెళ్లారని అన్నారు. వెంకటరెడ్డి ఆశయాల ఆలోచనలు ఆదర్శనీయమని దానిని కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, జడ శ్రీనివాస్, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, కందుల వెంకటేశ్వర్లు, కుడితొట్టి స్వామి, కందుల రమణ, రణపంగు మాధవి, మంగయ్య, రాములు పాలొన్నారు.

## ఎస్సీలు ఎస్టీలకు కమిషన్ ఎల్లప్పుడు అండ

**ప్రజాపక్షం/మునగాల:** పేద ప్రజలైనటువంటి ఎస్సీలు, ఎస్టీలకు కమిషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో దళితులపై జరిగిన దాడిని అడిగి తెలుసుకుని డిఎస్‌పి విచారణలో ఏమైందని వివరణ తీసుకుని ఇలాంటి దారుణానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి దాడులు జరగకుండా అందరు కలిసి మెలసి ఉండాలని, అలాగే దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోదాడి డిఎస్‌పి కోరినట్లు తెలిపారు. 30వ తేదీన నారాయణగూడెం గ్రామంలో సామూహిక విందు భోజనాలు ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని కులాల వాళ్లు పాల్గొంటారని తెలిపారు. కోదాడ ఆర్డీవో సూర్యానారాయణ, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## ఉద్యమాలు నిర్వహించిన ఘనచరిత్ర సిపిఐదే

**ప్రజాపక్షం/చింతలపాలెం :** భారతదేశంలో గత వంద సంవత్సరాలుగా ప్రజాసంక్షేమమే ముఖ్యంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘనచరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)దేనని సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఉస్తెల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఐ ఆఫీసు నందు ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రమజీవుల చెమటలోంచి పేదవాడి విడికిలి లోంచి పుట్టింది సిపిఐ అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా శతాబ్ధి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ రవి, గ్రామ కార్యదర్శి దొంగల అంకరాజు, సిపిఐ నాయకులు షేక్ అబ్దుల్ బాషా, భీమిశెట్టి సత్యం, వీరబాబు, మైబు, సత్యనారాయణ రెడ్డి, రామారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ధనమ్మ శంకరయ్య దంపతులకు సన్మానం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని మొరిపిరాల గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన ఆంబోజు ధనమ్మ శంకరయ్య దంపతులను శుక్రవారం ఆత్మకూరు(ఎం) రజక సహకార సంఘం ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మురళీ కృష్ణ, మాజీ అధ్యక్షులు ఎలిమినేటి బుచ్చయ్య, నరసింహ, సత్యనారాయణతో పాటు నగేష్, ఎలేందర్, స్వామి, వెంకటేష్, నరేష్, శంకర్ పాల్గొన్నారు.

## పాండవుల గుడి ఆధునీకరణకు శ్రీకారం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల కేంద్రమైన గరిడేపల్లిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ముదిరాజ్‌ల ఆరాధ్యదైవమైన పాండవుల గుడిని ఆధునీకరణ పనులకు శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. గ్రామాబివృద్దే లక్ష్యంగా గ్రామస్తుల సహకారంతో ప్రతి పనిని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. పాండవుల గుడి అభివృద్ధితో గ్రామానికి ఆధ్యాత్మిక శోభ మరింత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురం అంజన్‌రెడ్డి, పయిడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాసగౌడ్, బండా నర్సిరెడ్డి, గుండు సైదులు, మేకపోతుల అఖిల్, కర్నే లక్ష్మి నారాయణ, నాగయ్య, అమరయ్య, వెంకన్న, సైదులు, దశరథ పాల్గొన్నారు.

## పేదల అవసరాలు తీర్చే నాయకుడు ఎజెఆర్



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం కేంద్రంలో 14వ వార్డులో ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేట్ జంగారెడ్డి సౌజన్యంతో వార్డులో ప్రజలు నీటితో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేట్ జంగారెడ్డి దృష్టికి పోగా ప్రజా నాయకుడు ప్రజల అవసరం కొరకు సొంత నిధులతో బోరు వేసి ప్రజల అవసరాలు తీర్చిన ప్రజా నాయకుడని మల్లేపల్లి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట పాపిరెడ్డి, 14వ వార్డ్ నెంబర్ బుంగమట్లక్ష్మి సుధాకర్, బలుగూరి నరేష్ రెడ్డి, సుంకోజు చంద్రమౌళి పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..



**ప్రజాపక్షం/దేవరకొండ;** తెలుగుపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ చాట్ల రమాదేవి రాములు అన్నారు. శుక్రవారం తెలుగుపల్లి గ్రామంలో రోడ్డుకిరువైపుల పెరిగిన కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించేందుకు జెసిబితో పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెస్తానని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో స్వచ్ఛ గ్రామ పంచాయతీగా తెలుగుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.